
విగ్రహాన్ని వాహనంలోకి ఎక్కిస్తున్న క్రేన్ సిబ్బంది


వినాయకుడితో యువతి


గణనాథుడి విగ్రహాన్ని వాహనంలో తీసుకెళ్తున్న భక్తులు



పూజా సామగ్రి కొనుగోలు చేస్తున్న మహిళలు

నేడు వినాయక చవితి

● నగరంలో విగ్రహాలు, పూజా సామగ్రి కొనుగోళ్ల సందడి

హన్మకొండ కల్చరల్: శనివారం వినాయక చవితిని పురస్కరించుకుని ప్రజలు సర్వం సిద్ధం చేసుకున్నారు. ఆలయాలు, అపార్ట్‌మెంట్లు, కార్యాలయాలు, పలు వీధుల్లోని వినాయక మండపాల్లో పూజా కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. నగరంలోని పలుకూడళ్లలో బంతిపూలు, చేమంతి పూలు, గులాబీ, లిల్లీ, తామరపూలు, కలువ వంటి పూల విక్రయాలు శుక్రవారం జోరుగా సాగాయి. వినాయకుడికి సమర్పించే మామిడి, ఉత్తరేణి, దానిమ్మ, రేగు తదితర 21రకాల పత్రులతో పాటు పండుగలో ఉపయోగించే గుగ్గిలం, మైసాక్షి, జాజుసున్నం, పసుపు, కుంకుమ, బుక్కగులాలు తదితర పవిత్రద్రవ్యాలను ప్రజలు కొనుగోలు చేశారు. వరంగల్‌లోని ఎంజీఎం రోడ్డులో భారీ వినాయక విగ్రహాల కొనుగోళ్లు అధికంగా జరిగాయి.

క్లుప్తంగా

నైపుణ్యాలు పెంచుకోవాలి



కేయూ క్యాంపస్: ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇంజనీరింగ్ కోర్సు చదివే విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకోవాలని వరంగల్ నిట్ ప్రొఫెసర్ సతీష్ సూచించారు. క్యాంపస్‌లోని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఈఈఈ విభాగంలో శుక్రవారం విస్తృతోపన్యాసం చేశారు. ఎకనామికల్ పవర్ డిస్పాచ్ ప్రాబ్లంపై విద్యార్థులకు వివరించారు. కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి, వరంగల్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిక్షాలు, అధ్యాపకులు సుమలత, వెంకటేష్, సురేందర్, యశస్విని, సాహితి పాల్గొన్నారు.

కార్పొరేటర్‌కు కన్నీటి వీడ్కోలు



కాజీపేట: కాజీపేట 61వ డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీలో బంధు, మిత్రుల అశ్రు నయనాల మధ్య కార్పొరేటర్ ఎలకంటి రాములు అంత్యక్రియలు శుక్రవారం ముగిశాయి. గురువారం రాత్రి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ నిమ్స్ ఆస్పత్రిలో మృతి చెందిన రాములు మృతదేహాన్ని స్వగృహానికి తరలించారు. రాజకీయాల్లో సుదీర్ఘ కాలంగా ఉన్న వ్యక్తి కావడంతో వందలాది మంది కార్యకర్తలు, నాయకులతో పాటు డివిజన్‌లోని ప్రజలు కడసారి చూపు కోసం భారీగా తరలివచ్చారు. బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య – నజీర్ దంపతులు, తెలంగాణ ఆయిల్ ఫెడ్ రాష్ట్ర చైర్మన్ జంగా రాఘవరెడ్డి, తదితరులు పరామర్శించారు.

న్యాయం చేయాలని ధర్నా



హన్మకొండ: ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ కుటుంబానికి న్యాయం చేయాలని వీసీకే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలకర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద బాధిత ఎస్సై కుటుంబీకులు, వీసీకే పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జూన్ 30న సీఐ జితేందర్‌రెడ్డి, సిబ్బంది కులం పేరుతో వేధించి మానసిక ఒత్తిడికి గురిచేయడంతో పాటు భూతగాదాల్లో అక్రమ కేసులు బనాయించడంతో అవమానం భరించలేక ఎస్సై శ్రీనివాస్ ఆత్మహత్యకు పాల్పడ్డారని గుర్తు చేశారు. కార్యక్రమంలో బాధిత ఎస్సై భార్య కృష్ణవేణి, సోదరి శంకరమ్మ, ఆయా సంఘాల నాయకులు రాజు, నరేందర్, అరుణ, ప్రసాద్, క్రాంతి, వీరస్వామి, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

ఐక్య ఉద్యమాలతోనే బీసీ హక్కుల సాధన



నయీంనగర్: ఐక్య ఉద్యమాలతోనే బీసీ హక్కుల సాధన సఫలం అవుతుందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు కోసం హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన ఆల్ పార్టీ రౌండ్ టేబుల్ మీటింగ్‌లో వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ బీసీ హక్కుల సాధన కోసం, సమగ్ర కుల జనగణన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం వాటా సాధన కోసం పార్టీలకు అతీతంగా బీసీ సమాజం ఐక్య ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి భిక్షపతి, సీపీఎం ప్రతినిధి డి.తిరుపతి, టీడీపీ అధ్యక్షుడు అర్షనపల్లి విద్యాసాగర్‌రావు, బీజేపీ ప్రతినిధి బాణాల శ్రీనివాస్, బీఎస్పీ ప్రతినిధి పల్లె ప్రశాంత్, నాయకులు రామమూర్తి, ప్రభంజన్ యాదవ్, బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు.

ఆర్థిక వ్యవస్థలో ఎల్ఐసీ కీలకం

వరంగల్: దేశ ఆర్థిక వ్యవస్థలో భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) కీలక పాత్ర పోషిస్తోందని సీనియర్ బ్రాంచ్ మేనేజర్ పి.హన్మంతు అన్నారు. ఎల్ఐసీ 68 వసంతాల సందర్భంగా చేపట్టిన వారోత్సవాల ముగింపు సమావేశం ములుగురోడ్డు సమీపంలోని కార్యాలయంలో శుక్రవారం జరిగింది. వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన క్విజ్ కాంపిటేషన్ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ సుధాకర్, అధికారులు వేణుమాధవ్, రవీందర్, గీత, లింగమూర్తి శ్రీనివాసరావు, రాజిరెడ్డి, రఘునారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమలనే పూజిద్దాం


మట్టి ప్రతిమలను పంపిణీ చేస్తున్న సతీష్, లావణ్య


హన్మకొండ: వినాయకుడి ప్రతిమలతో విద్యార్థులు


మట్టి విగ్రహాలను అందజేస్తున్న కార్పొరేటర్ ఫుర్కాన్

ఖిలా వరంగల్: మట్టి వినాయక విగ్రహాలనే పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందామని పలువురు సూచించారు. వరంగల్ రైల్వేగేట్ ప్రాంతంలోని పలు డివిజన్ల కార్పొరేటర్లు, నాయకులు శుక్రవారం మట్టి వినాయకులను పంపిణీ చేశారు. వరంగల్ 34వ డివిజన్ శివనగర్‌లో కేవీపీఎస్ కన్వెన్షన్ హాల్‌లో కాంగ్రెస్ నాయకులు పగడాల సతీష్, కన్నోజు లావణ్య ఆధ్వర్యంలో ప్రజలకు వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. వరంగల్ మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్‌లో మట్టి వినాయక విగ్రహాలను ఇన్‌స్పెక్టర్ మల్లయ్య శుక్రవారం పంపిణీ చేశారు.

హన్మకొండ: పర్యావరణ పరిరక్షణలో భాగంగా హనుమకొండ మండలం పలివేల్పుల మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు శుక్రవారం మట్టి వినాయక ప్రతిమలు తయారు చేశారు. విద్యార్థులతో మట్టితో వినాయకుల ప్రతిమలు తయారు చేయించినట్లు ఉపాధ్యాయుడు రవికుమార్ వివరించారు.

వరంగల్: గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు కాశిబుగ్గ 21వ డివిజన్ కార్పొరేటర్ మహమ్మద్ ఫుర్కాన్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను శుక్రవారం పంపిణీ చేశారు.

కాజీపేట అర్బన్: నగరంలోని 31వ డివిజన్‌లోని పద్మశాలి భవన్‌లో పద్మశాలి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను శుక్రవారం పంపిణీ చేశారు. పీటీసీ ప్రిన్సిపాల్, అడిషనల్ డీసీపీ వేముల శ్రీనివాస్, గుజ్జిటి నాగరాజు, మురళీకృష్ణ, సంపత్, శ్రీనివాస్, రవీందర్, జానకీ రాములు, సదానందం పాల్గొన్నారు.


దయానందకాలనీ కనకదుర్గా మాత దేవాలయంలో..


హసన్‌పర్తి: ప్రతిమలను పంపిణీ చేస్తున్న అతిథులు

హన్మకొండ కల్చరల్: హనుమకొండ జూలైవాడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సహకారంతో విద్యార్థులకు శుక్రవారం మట్టి గణపతుల ప్రతిమలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హన్మకొండ చౌరస్తా: మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని రెడ్డికాలనీలోని ఏకశిల కాన్సెప్ట్ హైస్కూల్ విద్యార్థులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ స్వప్నారెడ్డి, ఉపాధ్యాయులు జయ, శోభ, హరినాథ్, స్వామి, పవన్ పాల్గొన్నారు.

హసన్‌పర్తి: హసన్‌పర్తిలో సుజాత పాఠశాలలో మట్టి వినాయక విగ్రహాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని సూచించారు. రసాయనాలతో రూపొందించిన విగ్రహాల వల్ల వాతావరణం కలుషితమవుతుందని అన్నారు. అలాగే, బీజేపీ 66వ డివిజన్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.


నయీంనగర్: కేయూ రోడ్డు ఏకశిల హైస్కూల్‌లో..


ప్రతిమలను పంపిణీ చేస్తున్న అడిషనల్ డీసీపీ శ్రీనివాస్


హన్మకొండ కల్చరల్: మట్టి గణపతుల ప్రతిమలతో..


హన్మకొండ చౌరస్తా: మట్టి వినాయక విగ్రహాలతో..

మట్టి వినాయకుల్నే పూజించాలి

● వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యశారద

వరంగల్: పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజించాలని వరంగల్ కలెక్టర్ సత్యశారద పిలుపునిచ్చారు. శుక్రవారం వరంగల్ కలెక్టరేట్‌లో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలను ఆమె పంపిణీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పర్యావరణాన్ని పరిరక్షించడం మన అందరి బాధ్యత అన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలో 2 వేల మట్టి విగ్రహాలు సరఫరా చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, అధికారులు పాల్గొన్నారు. కాగా, గణేశ్ చవితి సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్యశారద జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, జిల్లా అధికారులకు మీడియా మిత్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

జెల్ సంచాయ్.. జెన్ భగీధారి వీక్షణ

కేంద్ర ప్రభుత్వంతో నిర్వహించే జలశక్తి నేషనల్ వాటర్ మిషన్ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గుజరాత్ రాష్ట్ర సూరత్‌లోని దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఇండోర్ స్టేడియంలో ప్రదర్శించిన 'జెల్ సంచాయ్ జెన్ భగీధారి' డాక్యుమెంటరీని కలెక్టర్ డాక్టర్ సత్యశారద వీడియో కాన్ఫరెన్స్‌లో వీక్షించారు.

ఒకరి నేత్రదానంతో ఇద్దరికి కంటిచూపు

ఎంజీఎం : ఒక వ్యక్తి తన మరణానంతరం నేత్రదానం చేయడం ద్వారా ఇద్దరికి కంటిచూపు ప్రసాదించినట్లవుతుందని ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రి (ఆర్ఈహెచ్) సూపరింటెండెంట్ డాక్టర్ భరత్‌కుమార్ అన్నారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులతో కలిసి కేఎంసీ నుంచి ఎంజీఎం సర్కిల్ మీదుగా ప్రాంతీయ నేత్ర వైద్యశాల వరకు నేత్రదానం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేత్రదానంపై అసక్తి ఉన్నవారు ఒక వ్యక్తి మరణించిన ఆరు గంటలలోపు సంప్రదిస్తే వారి ఐ బాల్స్ సేకరించవచ్చని తెలిపారు. నేత్రదానం కోసం 90596 14300 నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం సేవా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు నేత్రదాన అంగీకార పత్రాలను సూపరింటెండెంట్ భరత్‌కుమార్‌కు అందించారు.

సంక్షిప్తంగా

తలసేమియా బాధితులకు భోజనశాల ఏర్పాటు చేస్తాం

హన్మకొండ అర్బన్: తలసేమియా బాధితుల కోసం జిల్లా రెడ్ క్రాస్ కేంద్రంలో ఇనుగాల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా డైనింగ్ హాల్ నిర్మిస్తామని 'కుడా' చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఇనుగాల వెంకట్రామ్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఇనుగాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇనగాల యువసేవ సహకారంతో నగరంలోని రెడ్‌క్రాస్ సొసైటీ భవన్‌లో రక్తదాన శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు. నగరంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో వెంకట్రామ్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికాంబ మనోవికాస కేంద్రంలోని పిల్లల సమక్షంలో వెంకట్రామ్‌రెడ్డి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.

రాజకీయ వ్యవస్థపై జర్నలిజం ప్రభావం

కేయూ క్యాంపస్: ప్రజాస్వామిక సామాజిక, ఆర్థిక, రాజకీయ విధానాలపై జర్నలిజం తీవ్రమైన ప్రభావాన్ని చూపుతోందని, ప్రతిరంగంలోనూ జర్నలిజం కీలకపాత్ర వహిస్తోందని తెలంగాణ విశ్వవిద్యాలయం జర్నలిజం రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రభంజన్‌కుమార్ తెలిపారు. ప్రస్తుతం రాజకీయ వ్యవస్థ జర్నలిజంపై ఆధిపత్యాన్ని చలాయిస్తోందని, ఇది ప్రజాస్వామిక వ్యవస్థకు అంత మంచిదికాదని అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జర్నలిజం విభాగం ఆధ్వర్యంలో రాజకీయాలపై జర్నలిజం ప్రభావం అనే అంశంపై శుక్రవారం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు.

అద్దె బస్సు యజమానులకు బస్‌పాస్ సౌకర్యం

హన్మకొండ: అద్దె బస్సుల యజమానులకు ఆర్టీసీ యాజమాన్యం ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించింది. తమకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆర్టీసీ హైర్ బస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ మే మాసంలో వినతిపత్రం సమర్పించారు. స్పందించిన యాజమాన్యం కాంప్లిమెంటరీ బస్ పాస్ సౌకర్యం కల్పిస్తూ ఆర్టీసీ ఈడీ, కర్పొరేషన్ సెక్రటరీ మునిశేఖర్ నోటిఫికేషన్ జారీ చేశారు. నివాస స్థలం నుంచి 35 కిలో మీటర్ల వరకు ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని కల్పించారు. ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించిన ఆర్టీసీ ఎండీ సజ్జనార్, ఈడీలకు ఆర్టీసీ హైర్ బస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అబ్బ మధుకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రపంచంలో దేశాన్ని అగ్రస్థానంలో నిలిపిన మోదీ

వరంగల్: ప్రపంచంలో భారతదేశాన్ని అగ్రస్థానంలో నిలిపిన ప్రధాని మోదీ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బీజేపీ సంయుక్త మోర్చాల సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మోర్చాల ఇన్‌చార్జ్ వన్నాల వెంకటరమణ పిలుపునిచ్చారు. బీజేపీ సంయుక్త మోర్చాల సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశాన్ని ఎల్‌బీనగర్‌లోని రాయన్ ప్యాలెస్‌లో శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో నాయకులు రత్నం సతీష్ షా, బాకం హరిశంకర్, మల్లాది తిరుపతిరెడ్డి, మహిళా నాయకురాళ్లు కాసు శిల్ప, సరిత, రాజేశ్వరి, శ్రావ్య, మార్టిన్ లూథర్, మాదాసి రాజు, ప్రవీణ్, గోవింద్ సింగ్, సమీర్, ఇనుముల రాజు, రాజేష్ అపురూప రజనీష్ పాల్గొన్నారు.

రేపు టీపీయూఎస్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం

విద్యారణ్యపురి: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) వరంగల్, హనుమకొండ జిల్లాల శాఖల ఆధ్వర్యంలో ఈనెల 8న ఉదయం హనుమకొండలోని సామ జగన్మోహన్‌రెడ్డి స్మారక భవన్‌లో గురు పూజోత్సవాన్ని నిర్వహించనున్నట్లు టీపీయూఎస్ వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన కార్యదర్శులు ఉప్పుల సతీష్, డాక్టర్ మునికుంట్ల సంగెం శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యాస పూర్ణిమ సందర్భంగా నిర్వహించే గురువందన విశిష్ట ఉపాధ్యాయుల పురస్కారాల ప్రదానోత్సవం ఉంటుందని పేర్కొన్నారు. ఇరు జిల్లాల నుంచి ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాల ప్రదానం ఉంటుందని తెలిపారు.

అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

హన్మకొండ అర్బన్: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేసే అతిథి అధ్యాపకుల (గెస్ట్ లెక్చరర్ల)కు ఉద్యోగ భద్రత కల్పించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. ఈమేరకు కలెక్టరేట్ కార్యాలయంలో హనుమకొండ అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరంజీవి, జిల్లా కమిటీ సభ్యులు కుమారస్వామి, నాయకులు జి.రాహుల్, ఆర్.అరవింద్ పాల్గొన్నారు.

సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలి

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఎల్‌ఎల్‌బీ, పీజీ, డిగ్రీ కోర్సులు పూర్తిచేసి బ్యాక్‌లాగ్ సబ్జెక్టులు గల విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింహారావు డిమాండ్ చేశారు. ఈమేరకు కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సతీష్, శశి, పృథ్వీ, సంగీత, శివ, అనూష, స్వాతి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

కాజీపేట: కాజీపేట మండలం సోమిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డాక్టర్ కుమ్మరి రాజయ్య జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు నోటు పుస్తకాలు, పరీక్ష ప్యాడ్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఉపాధ్యాయులతో కలిసి 62వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుమ్మరి శ్రీనివాస్ విద్యార్థులకు అందజేశారు.



విద్యారంగ పరిరక్షణకు పోరాడాలి

హన్మకొండ అర్బన్: ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, విద్యారంగ పరిరక్షణకు విద్యార్థులు పోరాడాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి ప్రణీత్‌గౌడ్ పిలుపునిచ్చారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాలసముద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించినట్లు తెలిపారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, కుక్కల కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ, సభ్యుడు కుశాల్ పాల్గొన్నారు.

గణపతి దీక్షల స్వీకరణ

కాజీపేట: కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దేవాలయంలో 240 మంది భక్తులు శుక్రవారం గణపతి దీక్షలు స్వీకరించారు. భద్రకాళి దేవస్థాన ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు అయినవోలు వెంకటేశ్వర్లు శర్మ ఆధ్వర్యంలో 11 రోజుల దీక్షలను తీసుకున్నారు. దేవాలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు రాధాకృష్ణశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాలలకు సాయికృష్ణ శర్మ పూజలు చేసి మాలధారులకు అందజేశారు.

చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ మృతి

మామునూరు: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి సికింద్రాబాద్ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం టీఎస్ఎస్పీ నాలుగో బెటాలియన్ కానిస్టేబుల్ మృతి చెందాడు. బాధితుల వివరాల ప్రకారం మామునూరు టీఎస్ఎస్పీ నాలుగో బెటాలియన్‌కు చెందిన కానిస్టేబుల్ గుగులోతు బాలాజీ (52) గతనెల 14న ఉదయం బైక్‌పై విధులకు బయల్దేరాడు. ఈక్రమంలో బెటాలియన్ గేటు ఎదుట బైక్‌ను వెనుక నుంచి ఇసుక ట్రాక్టర్ బలంగా ఢీకొట్టింది. దాంతో బాలాజీ తలకు తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ మృతిచెందారు.

పలువురికి జరిమానాలు

రామన్నపేట: వరంగల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతూ పట్టుబడిన ఏడుగురు వాహనదారులకు వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి రూ.6,500 జరిమానా, డ్రంకెన్ డ్రైవ్ కేసులో పట్టుబడిన 21 మందికి రూ.30,600 జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు వరంగల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె.రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

PLOT FOR SALE

■ HNK, KITS College అంబాల రోడ్‌కు & ముచ్చర్ల రోడ్‌కు కొత్తగా వస్తున్న హైవే రోడ్‌కు దగ్గరలో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మబడును. సంప్ర॥ 9553255936. [W-1239961]

■ మడికొండ చౌరస్తా దగ్గర నివాస గృహముల మధ్య 275 చ॥గ॥ FULL LRS కలిగిన EAST FACE Plot 32x75 అమ్మకమునకు గలదు. Contact: 8247304448. [WA-7537]

TO-LET

■ 3 BHK residence 2400 Sft. Semi Furnished as per Vastu, Lift & Generator, Car Parking available. for rent @ Reddy Colony near Vikas High School, HNK, 88869 96262. [M-12143]

SERVICES

OLD AGE HOME

■ హన్మకొండ వడ్డెపల్లి నందు ఆధునిక వసతులతో గత పది సంవత్సరాల నుండి 50 మంది వృద్ధులకు సేవలు అందిస్తూ నూతనంగా బ్లాకు అందుబాటులోకి తేవడం జరిగింది. దయచేసి సంప్రదించగలరు. 9848444020, 9110551507. [W-1239906]

FINANCE SERVICES

■ సిరి అసోసియేట్స్: అన్ని రకాల ఋణాలు, పర్సనల్, హౌసింగ్, మార్టిగేజ్, ఓపెన్ ప్లాట్స్‌పై & రిజిస్ట్రేషన్ చేయించి ఋణాలు ఇప్పించబడును. సిబిల్ ప్రాబ్లం ఉన్నా చేయించబడును. 9666142226. [W-1239958]

WANTED

■ హరేకృష్ణ హోం కేర్. హైదరాబాద్ నందు వృద్ధులను,పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ /నర్సులు కావలెను. ఉచిత వసతి + భోజనం, జీ:18K. ఫోన్: 9640258899, 9640468899 [H-796272]

4 లైన్ల క్లాసిఫైడ్ ప్రకటన రూ॥ 260/- అదనపు లైను రూ॥ 60/- మాత్రమే 5% GST అదనము

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకై సంప్రదించండి

హన్మకొండ	9010144453
వరంగల్	9705748198
నర్సంపేట	9553955722
జనగామ	9951602871
మహబూబాబాద్	9010144453
పరకాల	9010299096
జయశంకర్ భూపాలపల్లి	9705748198

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.